
# సద్గతి

మధురాంతకం నరేంద్ర



"బహదూర్ సారు యిరవయ్యేండ్లుగా వీళ్లింట్లోనే బాడుగకుండాడు. యీ సంగతి చెప్పంగానే చక్కానాతో యెలబారి వచ్చేసినాడు" అంటూ తనతోబాటు పట్టణం నుంచీ స్కూటర్లో వచ్చిన కొత్త వ్యక్తిని పరిచయం చేశాడో యువకుడు.

లావుగా, యెర్రగా, బట్టతలతో, కొమ్మల్లో అరమగ్గి రాలడానికి సిద్ధంగా వున్న రామసీతాఫలం పండులా కనిపిస్తున్న ఆ వ్యక్తి గబగబా వరండాలో పడుకోబెట్టిన భౌతిక కాయం దగ్గరికి నడిచాడు.

వరండా అరుగుపైన బహదూర్ శరీరం నిద్రపోతున్నట్టే కనిపిస్తోంది. ఆయన పెదవులు చిత్రంగా వంపుతిరిగి, ఎదురుగా నిల్చున్న మనిషిని పలకరిస్తున్నట్టే వున్నాయి. ఆయన తొడుక్కున్న తెల్లటి దుస్తులపైన చలువ చేసిన గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలుపూ నలుపూ కలగలసిన ఆయన ఉంగరాల జుట్టు యిప్పుడే దువ్వుకున్నట్టు కుదురుగా వుంది. ఆరడుగుల పొడవున్న ఆయన శరీరానికి వరండా అరుగు చాలడం లేదు. ఉదయమే కట్టి సిద్ధం చేసినట్టున్న పూలమాలలు రెండు ఆయన శరీరంపైన తాజాగా వెలిగిపోతున్నాయి.

శవం దగ్గరి నుంచీ యింటిముందు కట్టిన షామియానా నీడలో కొచ్చాక ''యెట్టా జరిగింది?'' అని ప్రశ్నించాడు పట్టణంనుంచీ వచ్చిన యింటి గల్లాయన.

''పొద్దన మా గోడగడియారం తొమ్మిది గంటలు గొడతా వుండగా మా యింటికొచ్చినాడు బహదూర్ సారు. నా భార్య తెచ్చిచ్చిన పాలు ప్రియంగా తాగేసి గోడకేసి ఆనుకుని కళ్ళు మూసుకున్నాడు. అలిసిపోయి తూగతావుండాడేమోనను కుంటిని. కానీ యెంచేపటికీ కళ్ళు తెరవకపోయే కుందికి వొళ్ళుపట్టి కుదిపి చూస్తిని. అట్లనే కిందికి వాలిపోయినాడు'' అన్నాడో అరవయ్యేళ్ళ వ్యక్తి బొంగురు పోతున్న గొంతుకతో.

దాదాపుగా అంతే వయస్సున్న మరోవ్యక్తి అతడి దగ్గరికొచ్చి ''మా వూరి మణేరుగా చెప్తావుండాను. వొరేయ్ రాఘవరెడ్డీ! బహదూర్‌సార్ బంధువులెక్కడుండారో ఆ యింటిగల్లాయనైనా అడిగి తెలుసుకో. ముందుగా వాళ్ళకు కబురు పంపించేది మన బాధ్యత'' అన్నాడు.

''యిరవయ్యేండ్లుగా మా యింట్లోనే బాడుగ కుండాడు బహదూర్‌సారు. పగుల్లో ప్రాక్టీసుకు పోతాడు. రాత్రుల్లో పండుకునేదానికి మాత్రమే యిల్లు. వొంటిమనిషి. యెక్కడ్నో కేరళ రాష్ట్రంలో పాలఘాట్ దగ్గిర వాళ్ళ స్వగ్రామమని చెప్పినాడు. అయితే ఆయన ఆ వూరికి పోయిందీలేదు..ఆయన కోసం అక్కడినుంచీ యెవురూ వచ్చిందీ లేదు. మా యింట్లో వాళ్ళకు మందులిచ్చినప్పుడు యెంత బలవంతం చేసినా ఫీజు తీసుకునేవాడు గాదు. అయితే ఆ రుణమిట్ల తీర్చుకోవాల్సి వుందని నాకు తెలియలేదు. యీ నాటికి ఆయనకు మిగిలిన స్వంత కాపు నేనొక్కణ్ణేనని తెలుస్తావుంది. పుణ్యమో, పాపమో తగులుకున్నాక తప్పదుగదా. ఖర్చంతా నేనే పెట్టుకుంటాను. దానం యీ వూళ్ళోనే చేసేయండి'' అన్నాడు యింటిగల్లాయన.

''నేననే మనిషి బతికుండగా బహదూర్‌సారు అనాథైట్లవుతాడు?'' అంటూ హూంకరించాడు రాఘవరెడ్డి. ''మా యింట్లో ప్రాణం పోయిన మనిషిని దానం జేసేదానికి యింకొకరు చందాలియ్యాల్సిన అగత్యమేం లేదు. ఆ పని జేసేదానికి కూడా పుణ్యం జేసుండాల. అసలింత యిల్లుండగా పీనిగను బయట వరండాలో పడేయద్దని చెప్పినానా లేదా నేను? వూరికి మణేగారనే సాకుతో యీ నారాయణరెడ్డి నా మాట పడనియ్యలేదు''

''బహదూర్ సారు యిరవయ్యేండ్లుగా వీళ్లింట్లోనే బాడుగకుండాడు. యీ సంగతి చెప్పంగానే చక్కానాతో యెలబారి వచ్చేసినాడు'' అంటూ తన తోబాటూ పట్టణంనుంచీ స్కూటర్లో వచ్చిన కొత్త వ్యక్తిని పరిచయం చేశాడో యువకుడు.

''మంచి గడియలో ప్రాణంపోకుంటే యింటిని మూతేయాల్సి వస్తుందని హెచ్చరించినాను. విన్నా, వినకపోయినా చెప్పేది నా బాధ్యత'' అన్నాడు మణేగారు నారాయణరెడ్డి ముఖం ముడుచుకుంటూ.

అతని మాటలు చెవిన బడనట్టుగా రాఘవరెడ్డి ''వొరే రాజశేఖరా! మన సేద్యగాడు వెంకటోడు యెక్కడుండాడో చూడు'' అంటూ కేకేశాడు.

కాస్సేపటి తర్వాత చిరుగుల పంచపైన ముతక బనీను తొడుక్కున్న నల్లటి ఆకారమొకటి అతడి ముందుకొచ్చి నిల్చుంది.

''మీ మాలపల్లికి పోయి పలకలు గొట్టే మనుషుల్ని రమ్మను. పోతా పోతా ఆ చాకలోడ్నీ మంగలోణ్ణీ యిక్కడున్నట్టుగా రమ్మను. ఆ కుమ్మరోళ్లింటికి పొయ్యి కొత్తకుండలు తెమ్మను. తలారోణ్ణి పట్టుకోని యిద్దర్ని నూకాలమ్మ గుట్ట పక్కకు తీసుకుని పోయి గుంత తవ్వమను. గుంత పొడుగ్గా ఆరున్నర అడుగులకు తక్కవగాకుండా వుండాల. తక్కవగా వుంటే వాణ్ణి అక్కడ్నే యెగిసెగిసి తంతానని జెప్పు. మీ నడిపోడ్నీ, చిన్నోడ్నీ మా తోపుకాడికి పోయి రెండు పెద్ద యెదుర్లుగొట్టకరమ్మను. మధ్యానమైపోతా వుంది. రావుకాలం రాకముందే కార్యం మొదులుబెట్టాల...'' అంటూ పురమాయించాడు రాఘవరెడ్డి.

వెంకటోడు తలగోక్కుంటూ కదలకుండా నిల్చున్నాడు.

''మా యిండ్లల్లో పీనిగలేస్తే మీకు ఆనందం. తాగేదానికి దుడ్డియ్యకుంటే కట్టు కదిలి సావరు మీరు'' అని విసుక్కుంటూ రాఘవరెడ్డి తన గాడా గుడ్డ బనీను జేబులోంచీ రెండు నోట్లు పైకి తీసి వెంకటోడి చేతుల్లోకి పడేశాడు.

పక్కింటి యువకుడొకడు శవం తల దగ్గర శేరు వడ్లుపోసి, దానిపైన ప్రమిద వెలిగించాడు. మరో ముసలాయన శవం చేతులు రెండింటినీ పొట్టపైకి లాగి దారంతో కట్టేశాడు. కాలి బొటనవ్రేళ్ళు రెండిటినీ మరో చిన్నదారంతో కట్టేశాడు. యింకోవ్యక్తి చెక్క పేళ్ళు కొన్ని తీసుకొచ్చి యింటికెదురుగా మంటని రగిలించాడు.

తూర్పువైపునించీ యిండ్ల పైకప్పుల్ని దాటి పైకొచ్చిన సూర్యుడు నీడల్ని నిగుడిస్తున్నాడు. షామియానాకింద జనసమ్మర్దం పెరుగుతూనే వుంది. యెక్కడి పొలం పనుల నక్కడే వదిలిపెట్టి వచ్చిన వ్యక్తుల దుస్తులన్నీ మట్టిగొట్టుకుపోయి వున్నాయి. వస్తున్న ప్రతి వ్యక్తీ మరికొంత నిశ్శబ్దాన్ని మోసుకొస్తున్నట్టుగా షామియానా క్రింద నిశ్శబ్దంగా నిల్చుని చేతులు జోడిస్తున్నారు. తెలుపూ నలుపూ బురకాలు తొడుక్కున్న ముస్లిం స్త్రీలు కొందరు వో మూల నిలబడి గుసగుసలు పోతున్నారు. శవంపైన పూలమాలల బరువు పెరగడంతో, కొన్నింటిని తీసి పక్కన పెడుతున్నారు.

మదీనా సప్లయర్సనే పేరున్న ప్లాస్టిక్ కుర్చీనొదాన్ని లాక్కుని రాఘవరెడ్డి షామియానా నీడలో కూర్చున్నాడు. పక్కన కూర్చున్న యువకుడొకడు ''అరవై దాటుంటుందా వయస్సు?'' అని ప్రశ్నించాడు. పక్కింటి నుంచి వచ్చిన కాఫీ గ్లాసును చేతి కందుకుంటూ రాఘవరెడ్డి తల అడ్డంగా వూపాడు. ''కాయ వాటం మనిషి. చూస్తే అంత వయసని తెలియదు. యెప్పుడో రాజశేఖరుడు పుట్టేదానికి ముందు మనూరికి రాబట్టినాడు'' అన్నాడు.

''నాకు బాగా గెవనముంది. మనూరి చింతలొంకలో అచ్చయ్య కొట్టుకోని పోయిన సమత్సరంలోనే బహుదూరుసారు మనూరికి వచ్చింది'' అంటూ అందుకున్నాడు పక్కన కూర్చున్న గడ్డం సాహేబు. ''యెర్రరంగు తోలుతిత్తి సైకిలుకు తగిలించుకోని వీధుల్ని చూడతా, బేది మాత్రలు అమ్మతావున్నాడు. పేరుకు అమ్మకమనే మాటేగానీ యెప్పుడూ యింత యియ్యి అని కరాకండీగా దుడ్డు వసూలు జేసినోడు గాదు. యిచ్చినోడ్నీ, యియ్యనోడ్నీ వొకేరకంగా పలకరించేవాడు...''

''మా చిన్నప్పుడీవూర్లో వైద్దుగుడనేవాడే లేడు'' తెల్లబడిన గడ్డం సవరించుకుంటూ మరో ముస్లిం పెద్దాయన చెప్పుకోసాగాడు. ''అప్పుడీవూరికి రావాలంటే వుత్తరాన కాబోలులో బస్సుదిగి నారిగాని కొంకనమ దోవలో పడతా లేస్తా నడుచుకోని రావాల్సిందే. దక్షిణానుండే చింతలొంకకు యిప్పుడైతే బ్రిడ్జీ గట్టినారుగానీ అప్పుడు వానొచ్చి

తూర్పువైపునించీ యిండ్ల పైకప్పుల్ని దాటి పైకొచ్చిన సూర్యుడు నీడల్ని నిగుడిస్తున్నాడు. షామియానాకింద జనసమ్మర్దం పెరుగుతూనే వుంది. యెక్కడి పొలం పనుల నక్కడే వదిలిపెట్టి వచ్చిన వ్యక్తుల దుస్తులన్నీ మట్టిగొట్టుకుపోయి వున్నాయి. వస్తున్న ప్రతి వ్యక్తీ మరికొంత నిశ్శబ్దాన్ని మోసుకొస్తున్నట్టుగా షామియానా క్రింద నిశ్శబ్దంగా నిల్చుని చేతులు జోడిస్తున్నారు. తెలుపూ నలుపూ బురకాలు తొడుక్కున్న ముస్లిం స్త్రీలు కొందరు వో మూల నిలబడి గుసగుసలు పోతున్నారు. శవంపైన పూలమాలల బరువు పెరగడంతో, కొన్నింటిని తీసి పక్కన పెడుతున్నారు.

వంక సాగిందంటే ఆపక్కకూ యి పక్కకూ రాకపోకలంతా బందయిపోతా వుండింది. తూర్పువాక నుండే ఆరేటి చెరువూ, పశ్చిమానుండే బంగారయ్య కుంటా యెప్పుడూ నీళ్ళతో తొణికిసలాడతా వుండె. అస్సలు బహుదూరుసారు సైకిలుపైన టౌన్నుంచీ మన వూరికి తిరిగీ తిరిగే మన కసం రోడ్డు సదరమయ్యిందని మాసావాస కాపులు చెప్పుకుంటావుండిరి.

''టీచరుద్యోగానికి రాజీనామా యిచ్చేసి మన సహదేవయ్య ఆరెంపీ బోర్డుగట్టింది గెవనముండాదా నీకు పాచ్చా సాహేబో'' అంటూ అడ్డు తగిలాడు రాఘవరెడ్డి. ''అప్పట్లో యీ యిలాకాకంతా ఆయనే పెద్ద ధన్వంతరిగా పేరుమోసినాడు. అయితే మా రాజశేఖరుడు మూడునెలల బిడ్డగా వున్నప్పుడు, వానికి పెద్ద జరమొచ్చినప్పుడు సహదేవయ్య కూడా చేతులు పైకెత్తేసినాడు. యెన్ని మాత్రలు మింగించినా, యెన్ని యింజెక్షన్లు పొడిసినా గుణంగా లేదు. బిడ్డను వొళ్ళో పండబెట్టుకోని మా ఆడోళ్ళు వొకటే యేడవటం. వీధిలో యెవురో మాట్లాడుకుంటావుంటే బహదూర్ సార్ చెవిలో బడిందీ సంగతి.

చక్కా మా యిం టికొచ్చేసినాడు. చన్నీళ్ళతో వొళ్ళు తుడిచినాడు. ఆవగింజలంత మాత్రలు తీసి బిడ్డ నాలికపైన పెట్టినాడు. చిన్న యింజెక్షనేసి నాడు. అరగంటలో బిడ్డకు చెమట్లు బోసినాయి. ఆపైన వూర్లోకి పెద్ద పెద్ద చదువులు చదువుకున్న డాక్టర్లొచ్చి ప్రాక్టీసు పెట్టినారు. అయితే మేం మాత్రం బహదూర్ సారు చేతి మందులు తినే బతికి బట్టగట్టినాము. యింకపైన మా అతీగతీ యెవురు పట్టించుకుంటారు?'' చివరికొచ్చేసరికి విషాదంతో మాటలు పెగలక పోవడంతో రాఘవ రెడ్డి గొంతు మూగబోయింది.

''మా ఆడోళ్ళు కాపురానికొచ్చిన కొత్తల్లో పెద్ద ఖాయిలా పడింది. పేటలో వుండే డాక్టర్ల గడప లన్నీ యెక్కి దిగేస్తిమి: మందులు తినీ తినీ అది మన్ను తిన్న పాము మాదిరి పడిపోయింది. అప్పు డొచ్చినాడయ్యా బహుదూరు సారు మా యింటికి...'' యిప్పుడే జరుగుతున్న విషయం చెబుతున్నట్టుగా పాచ్చా సాహేబు ముందుకు వంగి చెప్పసాగాడు. ''రెండు టానిక్కులు, గోలి కాయంత లేహ్యాం, మూడింజక్షన్లు... రెండే రెండు దినాల్లో మా ఆడోళ్ల రోగమంతా తీసి పక్కన బెట్టేసి నట్టుగా మాయమైపోయింది. నేను సలాం జేసి యిన్నూర్రూపాయలు యిచ్చినాను. ఆరోజుల్లో అది తక్కువ దుడ్డుగాదు. బహుదూర్‌సారు యాభై మాత్రమే తీసుకున్నాడు. అప్పట్లో మూట వడ్లు యాభయ్యే'' యీసారి పాచ్చా సాహేబు బహు దూర్ శరీరం కేసి తిరిగి రెండు చేతులూ జోడించి నమస్కరించాడు. ''అట్లాంటి వైద్దుగుణ్ణి యింగ జూళ్లేము''

''రెండు కిలోమీటర్లు దూరముండే మా రైల్వే స్టేషను క్వార్టర్సుకు వచ్చి మమ్మల్ని పలకరించ కుండా సారెప్పుడూ తిరుక్కోని పోలేదు. మా సెకెండు సన్‌కు టైపాయిడు వచ్చినప్పుడు ఆయనే లేకుంటే మాకు వాడు దక్కి వుండడు. ఆ మధ్య డాక్టరు సహదేవయ్య కూతురికి మందిచ్చి గుణంజే సింది కూడా సారేనంట. వాళ్ళ కాంపౌండరు కృష్ణ మూర్తి చెప్పినాడు'' అంటూ స్టేషను మాస్టరు యూనిఫాంలో వున్న వ్యక్తి లో గొంతుకతో చెప్పుకు పోసాగాడు.

బజారు వీధినుంచీ మలుపు తిరిగి కాపువీధిగా మారిన రోడ్డుపైన జనసమ్మర్ధం బాగా పెరిగిపో తోంది. షామియానా కింద గూటాలు కొట్టుకుంటు న్నట్టుగా నిలబడిపోయిన వ్యక్తులకు నీడ చాలడం లేదు. మదీనా సప్లయర్సు వ్యక్తులు మరో షామి యానాను బిగించసాగారు.

అంతవరకూ షామియానాకో చివర్లో కూచుని నిరాసక్తంగా బీడీతాగుతూ వుండిన మణేగారు పైకి లేచి రాఘవరెడ్డి దగ్గరికొచ్చి ''యీ యెలక్షన్లూ, పంచాయితీ బోర్డులూ వచ్చినాక వూళ్లో పెద్ద తలకా యొకడుండాడనీ మాటే మరిచిపోయినారందరూ'' అంటూ నిట్టూర్చాడు. ''కానీ చూస్తా గొమ్మునుండే దానికి నా చేతగావటం లేదు. బహుదూర్‌సారు పదిమందికీ మేలుజేసిన మనిషి. అట్లాంటాయన్ను శాస్త్రప్రకారంగా దానం జెయ్యాల. అప్పుడే ఆయన డైరెక్టుగా స్వర్గం జేరతాడు. యింటిగల్లాయన జెప్పిందాన్నిబట్టి చూస్తే ఆయనకు పెండ్లయినట్టు లేదు. ఆయనకు వొంటికట్టెతోనే పాడెగట్టాల''

పక్కన నిల్చున్న మరో ముసలాయన ''అవున వున్రా రాఘవా! ఆయన యింటికి జేష్ట సంతత యితే కాల్చాల. పూడ్చకూడదు'' అన్నాడు.

''యిరవయ్యేండ్లకు పైగా యిల్లు బాడిగకిచ్చిన పెద్దమనిషికే ఆయన గురించిన అజాపజా తెలియ కుండా వుండాది. ఆ వివరాలు మనకెట్ల తెల స్తాయి?'' అని అడిగాడు రాఘవరెడ్డి కంగారుప డుతూ.

''బహుదూరు సారు మా యింటికెప్పుడొ చ్చినా ప్రసాదం అడిగి పెట్టించుకోని తింటా వున్నాడు. ప్రసాదానికి ముందు తీర్థమిచ్చినప్పుడు మూడుసార్లు దోసిట్లోకిపోసుకోని తాగిన తర్వాత, అరిచేతుల్ని తలపైకి కొండెక్కించేవాడు. ఆ మాదిరి సాంప్రదాయికంగా తీర్థం తీసుకునే వాడిక శూద్రు లకు రమ్మంటే గూడా రాదు. ఆయన మా కోమి

అంతవరకూ షామియానాకో చివర్లో కూచుని నిరాసక్తంగా బీడీతాగుతూ వుండిన మణేగారు పైకి లేచి రాఘవరెడ్డి దగ్గరికొచ్చి ''యీ యెలక్షన్లూ, పంచా యితీ బోర్డులూ వచ్చినాక వూళ్లో పెద్ద తలకాయొకడుండాడనీ మాటే మరిచిపో యినారందరూ'' అంటూ నిట్టూర్చాడు. ''కానీ చూస్తా గొమ్మునుండే దానికి నా చేతగావటం లేదు. బహుదూర్‌సారు పది మందికీ మేలుజేసిన మనిషి. అట్లాంటా యన్ను శాస్త్రప్రకారంగా దానం జెయ్యాల. అప్పుడే ఆయన డైరెక్టుగా స్వర్గం జేర తాడు. యింటిగల్లాయన జెప్పిందాన్నిబట్టి చూస్తే ఆయనకు పెండ్లయినట్టు లేదు. ఆయనకు వొంటికట్టెతోనే పాడెగట్టాల''

టోడో, లేకపోతే బాపనోడో అయ్యుండాల'' అన్నాడో లావుపాటి నడివయసు వ్యక్తి.

రెండు నిముషాల సేపు యెదుటి వాళ్ళను పర కాయించి చూసిన తర్వాత ''బాపనోళ్ళనూ, కోమి టోళ్ళనూ కాల్చేదే విధాయికం. శూద్రుల్నయితే పూడ్చేసినా పర్వాలేదు'' అంటూ ముక్తాయించాడు.

అంతవరకూ షామియానా కటు చివర్లో యెవరితోనో కబుర్లు చెప్పుకుంటూ వుండిపోయిన సన్నటి రివట లాంటి వ్యక్తి తక్కుతూ తారుతూ మణేగారు దగ్గరికొచ్చి ''నువ్వేమీ అనుకోకపోతే వొగమాటన్నా'' అన్నాడు మెల్లగా.

''ఆ మధ్యనోసారి నేను మా వడ్రంగం సామాన్లు అరువుజేసుకుంటా వుంటే బహుదూరు సారొచ్చి నాకంతవరకూ తెలియని విద్యలు యిలా విరిగా నేర్పించినాడు. పెద్దింటోళ్ళ కొత్తింటి పెద్ద గడప తలుపులు చెక్కతా వుండినప్పుడు కొత్త డిజైన్లు నేర్పించినాడు. నువ్వేమైనా ఆచారేనా అని అడిగేస్తిని. ఆయన నవ్వుకుంటూ యెలబారిపోయి నాడు. మా విశ్వబ్రాహ్మనుల్లో నామదార్లూ, మోడీ కార్లూ అని రెండు రకాల వాళ్ళుంటారు. నామ దార్లు పీనిగను పాడెమీద పండేయరు. పల్లకీలో కుచ్చోనబెడతారు''

''అయితే యిట్లాంటప్పుడు దానమెట్ల జెయ్యా ల్నో శాస్త్రాల్లో యేమయినా రాసుండారేమో, పంచాంగం సామినడిగి చూడండి'' అన్నాడు మణే గారు.

సూర్యుడు నడినెత్తిపైకి రావడంతో వీధిలో యెండపెట్ల గాస్తోంది. షామియానాల నీడలో స్థలం దొరకని వాళ్ళు యిరుగు పొరుగు యిండ్ల వసారాల్లో నులకమంచాలు వాల్చుకుని కూర్చు న్నారు. ఆయా యిండ్లలోని గృహిణులు తమ యింటి వసారాల్లో కూచున్న వ్యక్తులకు మంచి నీళ్ళూ, నిమ్మరసాలూ పంపుతున్నారు.

''తెల్లారినుంచీ మంచినీళ్ళయినా తాగలేదు. రెండు మెతుకులు తినకపోతే శోషొచ్చి పడిపో తావు. మణేగారింటి దగ్గిర్నుంచీ కారియర్ వచ్చింది. వచ్చి తిను'' అంటూ వో పెద్దాయన రాఘవరెడ్డిని ప్రాధేయపడసాగాడు.

''కొంచెమట్ల దూరం వస్తావాన్నా?'' అంటూ వో వ్యక్తి మణేగారు దగ్గరికి వచ్చాడు. నారాయణ రెడ్డి చుట్టూ తలతిప్పి చూశాక పైకి లేచి షామి యానా బయటికి నడిచాడు. వీధి కరెంటు స్తంభం దగ్గరికి వచ్చాక ఆగి యేమిటన్నట్టుగా అతడికేసి చూశాడు. అతను మణేగారు చెవిదగ్గరికి వంగి ''బహుదూర్ సారు మనూరికెప్పుడొచ్చినా చెరువు కిందుండే మాలపల్లెకు పోకుండా తిరిగి పొయ్యింది లేదు. అక్కడుండే బీదాబిక్కి జనమంటే మనకంటే యెక్కువ అక్కర ఆయనకు. వాళ్లిండ్లల్లో పెండ్లీ దేవర్లు జరిగినప్పుడు యినాములిస్తావున్నాడు. వాళ్ళూర్లో జాతరలు జరిగినప్పుడంతా ఠంచనుగా హాజరైపోయేవాడు. ఆయన అగ్రకులస్థుడైతే కులాన్ని రగస్యంగా పెట్టాల్సిన పనేముండాది?'' అన్నాడు గొంతును బాగా మంద్రస్థాయికి చేర్చుతూ.

తర్వాత ''యీ మాట ముందే చెప్పుదామను కుంటిని. కానీ నోరు రాలేదు. యిప్పుడు చెప్పక పోతే పాపం జుట్టుకోని పోతానేమోనని భయమే సింది'' అన్నాడు అదోలా నవ్వుతూ.

మణేగారు విసుగ్గా ''అయితే యిప్పుడేం జేద్దా మంటావురా వెంకట్రాయులూ?'' అని ప్రశ్నిం చాడు.

''ఆ మాట నన్నడిగితే నేనేం జెప్పేదన్నా? నువ్వే ఆలోచించి చూడు'' అంటూ దూరంగా వెళ్ళి పోయాడు వెంకట్రాయలు.

మణేగారు అన్యమనస్కంగా షామియానా లోకి నడిచి వచ్చి రాఘవరెడ్డికేసి కదిలాడు. సరిగ్గా అదే సమయంలో ''పీనిగకు కట్టేదానికి కొత్తపంచె, కొత్త గుడ్డలు కావాల'' అంటూ వో యువకుడు రాఘవరెడ్డి దగ్గరికొచ్చాడు.

''దానికి నేను దుడ్డిస్తానుండు రెడ్డీ'' అంటూ పాచ్చా సాహేబు జేబులు తడుముకోసాగాడు.

రాఘవరెడ్డి అతడికేసి అదోలా చూస్తూ కని

పించీ కనిపించని నవ్వునొకదాన్ని విసిరేశాడు. డబ్బు ఆ యువకుడి చేతికిచ్చాక ''యెంతయినా పర్వాలేదు. ఫస్టుక్లాసు గుడ్డలే కొనుక్కోనిరాపో'' అన్నాడు.

పాచ్చాసాహేబు ముఖం ముడుచుకు న్నాడు.

రాఘవరెడ్డి ముఖంలో యీసారి పెద్ద వెలుతురు తెర కదలాడింది. అతను కుర్చీ లోంచి పైకి లేచి బిగ్గరగా ''రాజశేఖరా! పాతూర్లో వుండే మీ పెద్ద మామకూ, సేంద్ర గుంటలో వుండే మీ చిన్నాయనకూ, బండ కాడ పల్లెలో వుండే చిన్నతాతకూ ఫోన్లుజేసి చెప్పు. మనింట్లో యింత పెద్దకార్యం జరిపి స్తావున్నప్పుడు వాళ్ళకు తెలియజెయ్య కుంటే మర్యాదగా వుండదు. రావుకాలం లోపల రమ్మని జెప్పు'' అంటూ కేకేశాడు.

షామియానా ముందు జీపొకటి ఆగ డంతో రాఘవరెడ్డి అటుకేసి తిరిగి చూశాడు. జీపులోంచీ దిగుతున్న వ్యక్తిని చూడగానే ''అరరే! ఎమ్మెల్యే దామోదరనా యుడికప్పుడే యీ సంగతి తెలిసిపో య్యిందే'' అంటూ క్రేంకారం చేశాడు. తన అనుచరుడు మోసుకొచ్చిన పెద్ద పూల మాలను శవంపైన వేసిన తర్వాత, దామోదరనా యుడు నమస్కరిస్తూ కాస్సేపు అక్కడే నిల్చు న్నాడు. తర్వాత కాస్త పక్కకు కదిలి రాఘవరెడ్డితో సమాచార సేకరణకు పూనుకున్నాడు. రెండు నిము షాలు తర్వాత గబగబా ముందుకు కదులుతూ యెదురైన వ్యక్తులకంతా నమస్కారాలు చేయసా గాడు. మరో నిముషం తర్వాత అతనెక్కిన జీపు కదిలేసింది.

ముఖం చిట్లించుకుని జరుగుతున్న తతంగా న్నంతా గమనించిన తర్వాత ''రాఘవరెడ్డికి పట్టప గ్గాల్లేకుండా వుండాది. యెమ్మెల్యే చుట్టూ యెట్ల తిరగతావుండాడో చూడు'' అంటూ పక్కనున్న వ్యక్తి దగ్గర మొరబెట్టుకున్నాడు పాచ్చా సాహేబు.

మరో బీడీని రగిలిస్తూ కూచున్న మణేగారు నారాయణరెడ్డి షామియానాముందు స్కూటరొ కటి వచ్చి ఆగడంతో తలపైకెత్తి చూశాడు.

''పెద్దనాయినా! యీయన బహుదూర్ సారు ఫ్రెండు. పేరు షాహుల్ సాబు. టౌను కో ఆపరేట్ బ్యాంకులో క్లర్కు'' అంటూ తనతోబాటూ వచ్చిన వ్యక్తిని మణేగారుకు పరిచయం చేశాడో యువ కుడు.

ఆగంతకుడు అరుగుపైనున్న శవం దగ్గరికెళ్ళి నిల్చుని గుడ్లనీళ్ళు కుక్కుకున్నాడు. రెండు నిము షాల సేపు కుళ్ళి కుళ్ళి యేడ్చాడు. ఆ తర్వాత రుమాలుతో ముఖం తుడుచుకుంటూ దూరంగా వచ్చి, అంతసేపూ యేడ్చిన వ్యక్తి తాను గాదన్నట్టు చిత్రంగా చిరునవ్వు నవ్వాశాడు. ''క్షణం తీరిక తీసు కోకుండా బతుకంతా బీదాబిక్కీ జనాలకు మందు లిస్తా సేవజేసినాడు. అయితే యెంత బిజీ పను లున్నా రంజానుకూ, బక్రీదుకూ మాత్రం నమా జుకు వచ్చేది తప్పించలేదు. గొప్ప పున్యాత్ముడు. అందుకే అంత సులభంగా అల్లా పిలుపు వచ్చే సింది'' అన్నాడు స్వగతంలా.

పక్కన కుర్చీలో కూర్చున్న పాచ్చా సాహేబు వులిక్కిపడ్డాడు. వుత్కంఠ నాపుకోలేక పైకిలేచి నిల్చుంటూ ''యేంది బాయ్! మళ్లా చెప్పు. బహుదూర్ సారు నమాజుకొస్తావు న్నాడా?'' అని అడిగినాడు.

''చానా సంవత్సరాలకు ముందు వొక తూరి యీద్గాదగ్గిర బిక్షగాళ్ళకు చిల్లర పంచతా నాకు పరిచయమైనాడు బహు దూర్ సారు. అప్పటినుంచీ ప్రతి రంజా నుకూ, బక్రీదుకూ మా యింటికి దావత్‌కు రావల్సిందేనని పట్టుబట్టినాను. యెన్ని పనులున్నా పండగలప్పుడు మాత్రం యీద్‌గా దగ్గరికి నమాజుకొస్తావున్నాడు. దినమ్మూ ఫజర్ నమాజు చేస్తే మంచిదని చానాసార్లు చెప్పినాను. కానీ ఆయనకంత తీరికలేదు'' అన్నాడు షాహుల్ సాహేబు.

''ఆమాట చెప్పు! ఆయన నొసట్లో అంత పెద్ద మచ్చ అగుపించినప్పుడే డౌటొ చ్చింది. అయితే కొన్ని వూర్లల్లో చిన్న బిడ్డ లకు వాయువొచ్చినప్పుడు గరిటెతో నొసల్లో కాలస్తారని యెవురో అంటే అదే నిజమనుకుంటిని'' మాట్లాడుతూనే గబ గబా రాఘవరెడ్డి దగ్గరికి నడకే పరుగుగా కదిలాడు పాచ్చాసాహేబు. ''రెడ్డీ! కొంచెం మాట విను. బహుదూరుసారు ముసల్మానంట. సాటి సాయి బుకు ప్రాణం బోతే ఖొరీజేసే పుణ్యం నాకు దక్కా లని రాసి పెట్టుండాది'' అంటూ రొప్పసాగాడు పాచ్చాసాహేబు.

షామియానాకవతల, యెదురింటి ప్రహరీగోడ పక్కన యెండలో కూర్చుని వెదురును బద్దలుగా చీలుస్తున్న రాఘవరెడ్డి సేద్యగాడు వెంకటోడు వులిక్కిపడ్డాడు.

* * *

మసీదు వీధిమలుపు వరకూ మళ్లీ వోసారి పరీ క్షించి చూసింతర్వాత ''హజరత్తుకోసరం పోయిన ముస్తఫాగాడు అయిపులేడు. నువ్వొకసారి చూసిరా పోరా సులేమాన్'' అని హెచ్చరించాడు పాచ్చా సాహేబు.

యింటికీ యింటికీ మధ్య స్థలం వదలకుండా వుమ్మడి గోడలపైన వరసగా కట్టిన మట్టిమిద్దెల మధ్య మసీదువీధి యిరుకిరుకుగా కనిపిస్తోంది. వీధికిరువైపులా వసారాల్లో కట్టిన పాత గోతం పట్ట పరదాల నీడల్లో చాలామంది కుక్కి మంచాలపైన ఆసీనులైవున్నారు. వోయింటిముందు 'మదీనా మోదీన్ సాహేబు సప్లయర్సు' అన్న పేరున్న షామియానా గాలికి రెపరెపలాడుతోంది.

యెదురింటి వరండాలో ప్లాస్టిక్ కుర్చీలో కూర్చున్న రాఘవరెడ్డి, మణేగారు నారాయణరెడ్డి కేసి దీనంగా చూస్తూ ''పీనిగను యిక్కడికి తెస్తానే మోదీన్‌గాడు పుట్టి మునిగిపోయినట్టుగా షామి యానాగూడా యిప్పేసినాడు. చాలనిదానికి ఆ సాయిబుల పిల్లోళ్ళు శవానికేసిన పూలదండలంతా అక్కడ్నే దిగ్లాలికేసినారు'' అన్నాడు.

పక్కన మరో కుర్చీలో కూర్చున్న గడ్డపు వ్యక్తి

## ముద్దూ... ముచ్చట్లు



పిల్లలు పెంపుడు జంతువులైన పిల్లి, కుక్క మొదలైన వాటిపట్ల చాలా అభిమానాన్ని ప్రదర్శిస్తుంటారు. వాటిని ముద్దు పెట్టుకోవడం, ఆహారం పెట్టడం, తమ దగ్గరే పడుకోబెట్టడం, ఆటలాడడం చేస్తుంటారు. పిల్లలే కాదు పెద్దలు కూడా పెంపుడు జంతువులంటే చాలా అభిమానాన్ని ప్రదర్శిస్తుంటారు. చాలావరకు కుక్కల్ని పెంచడం ఒక స్టేటస్ సింబల్‌గా భావించేవాళ్లు వున్నారు. అయితే పెంపుడు జంతువుల విషయంలో సరైన శుభ్రత పాటించకపోతే అనారోగ్యానికి సంబంధించిన సమస్యలెన్నో తలెత్తే అవకాశాలు వున్నాయి. ముఖ్యంగా పిల్లలున్న ఇంట్లో పెంపుడు జంతువులుంటే మీరీ కింది జాగ్రత్తలు విధిగా పాటిస్తున్నారా లేదా గమనించండి.

* వ్యాక్సిన్లు సక్రమంగా వేయిస్తున్నారో లేదో డాక్టర్ని సంప్రదించి తెల్సుకోవడం మేలు.

* పిల్లలు తినేప్పుడు అదే చేతులతో జంతువులకు ఆహారాన్ని పెట్టొద్దని హెచ్చరించండి.

* పొరపాటున జంతువులు పిల్లల్ని కరిచినప్పుడు వేయాల్సిన టీకాలను ఇప్పించడంలో జాప్యం తగదు.

* పిల్లి, కుక్క మొదలైన ఫర్‌వున్న జంతువులపై బడి ముద్దుచేయడం, వాటిని ఒళ్లో కూర్చోబెట్టుకోవడం చేసినప్పుడు పిల్లలకు అలెర్జీకి సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం వుంది.

* పెంపుడు జంతువులను సాకడం మాత్రమే కాదు వాటిని తప్పనిసరిగా శుభ్రంగా ఉంచాలనే నియమాన్ని పిల్లలకు తెలపండి.

"మా యిండ్లల్లో చచ్చిపోయిన వాళ్ళపైన రంగు రంగుల పూలు యెయ్యరన్నా. అంతగా అయితే డోలాపైన మాత్రం మల్లెపూలు యేసుకోవచ్చు'' అన్నాడు. ఆ తర్వాత పక్కకు తిరిగి "పినపెద్ద యినా నేనెప్పుడనంగా యిక్కడికొచ్చినాను? యిప్పటికి యిద్దరు పెద్దమనుషులు మాత్రమే వచ్చినారు. మిగిలిన జమాత్తంతా యెక్కడ? నల్లాంపల్లి ఖాదరు సాబునూ, కొక్కింటి పీరూ సాబునూ, బిన్నారమ్మని చెప్పి పంపించండి'' అని కసురుకున్నాడు.

"వాళ్ళిద్దరూ పొద్దన్నే కాపువీధిలో పీనిగను చూసేసి పోయినారు చిచ్చా! అడమాణం తోటలు చూసేసి రావాలని బండపాకాలకు పోయినారంట. వాళ్ళను పిలుచుకోని రమ్మని యిద్దరు పిలకాయల్ని సైకిళ్ళపైన తరిమినాను'' అన్నాడు మరో గడ్డపు సాహేబు బొంగురుపోతున్న గొంతుకతో యేడవబోతూ.

"అదేరా కరీముల్లా వద్దని చెప్పింది'' పినపెద్ద కసురుకున్నాడు. "నీ కొడుక్కు మందిచ్చి బతికించి మేలుజేసినాడని చెప్పి బహుదూర్‌సార్‌కు చావు రాకుండా వుంటిందా? అంతా అల్లాదువా! యెంత దగ్గిరోళ్ళు చచ్చిపోయినా యేడవకూడదు. చావంటే అల్లాదగ్గిరికిపొయ్యేముందు నలభై దినాలు ఘోరీ లోపల యెదురు చూసేది మాత్రమే. అందరూ ఖబరస్తానుకు పోవల్సిందే. ఖురాను చదివినోళ్ళు యెన్నిసార్లు చెప్పినా ఆడోళ్ళు బోరోమని యేడస్తానే వుంటారు. నువ్వు మొగోడవునా గాదా ఆ సంగతి చెప్పు ముందు.

దుఃఖం మింగుకోవడం కోసం కాస్సేపు గ్రుక్కిళ్లు మింగిన కరీముల్లా కాస్సేపటి తర్వాత పెద్దగా నిట్టూరుస్తూ "సాయిబనేవాడు యెట్ల బతకాల్నో అట్ల బతికినాడు బహుదూర్‌సారు. ఆయన చేసిన మేలు ఆయనకు అల్లా దగ్గిరిదాకా దీపం పడితింది'' అన్నాడు.

అతడి మాటలకు తలపంకిస్తూ వక్కకు తిరిగిన పినపెద్ద వీధిలో వస్తున్న వ్యక్తికేసి వురిమిచూశాడు. "యేమజరత్తూ! యెప్పుడనంగా చెప్పిపంపినాము? యిప్పుడా వచ్చేది?'' అని అడిగాడు కోపంగా.

పొడవాటి జుబ్బాపైన నల్లటి గడ్డం వేలాడేసుకున్న ఆ యువకుడు "మధ్యానం అస్రినమాజు అవతానే మగ్రిబ్ నమాజు లోపల తిరుక్కోనొచ్చేద్దామని మంగళం పేటకు యెలబారినాను. యింతట్లో మనిషొచ్చినాడు. బస్టాండునించీ యిట్లే వస్తావుండాను'' అన్నాడు.

హజరత్తు గొంతు. వింటూనే పాచ్చాసాహేబు వరండాలోంచీ లేచి గబగబా వీధిలోకొచ్చాడు. "జనాజాకు యింట్లో వుండే పాత సామాన్లే మీ వాడ గూడదంటగదా! కావాల్సిన సామాన్ల లిస్టు జల్దీగా రాసియ్యిబాయ్. బజారునించీ తెప్పిస్తాను'' అన్నాడు.

"బహుదూర్‌సార్‌ను చూస్తే యెర్రంగా షేక్కుల్ని జూసినట్టే వుంటాది. లిస్టు యిలావిరిగా రాయి. దూదేకులోళ్ళకు రాసినట్టుగా రాయద్దు. యెంత ఖర్చయినా పర్వాలేదు. నేనిస్తాను'' అన్నాడు పిన పెద్ద దర్పంగా.

"అల్లా దువా వుంటే దుడ్డుదేముండాదిలే బాయ్! మా మోతీ దగ్గరికి డబ్బెప్పుడో యిచ్చేసినాను. యిప్పుడు మనూర్లో మా దూదేకులోళ్ళు కూడా మీ షేకులకంటే పాకీగానే వుండారులే'' అన్నాడు పాచ్చాసాహేబు ముఖం ముడుచుకుంటూ.

వసారాలోని కుర్చీలో కూర్చుని జాబితా రాస్తున్న హజరత్తు మాటమార్చడం కోసమన్నట్టుగా "నీళ్ళు కాగినాయా?'' అని అడిగాడు.

"పొయ్యిపైన రెండు పెద్దండాల నిండా నీళ్ళు మసలతా వుండాయి. నడవాలో వుండే జనాలనంతా బయటికి తరిమేసి జనాజాకుండే గోర్లన్నీ కత్తిరించేసినాము. బతికుండేటప్పుడు బహుదూర్ సారెప్పుడైనా షేవు జేసుకోకుండా కనబడినాడా చెప్పు? యీ పొద్దు మొటికలంత గడ్డం కనబడ్తా వునింది. కొత్త రేజరు తెప్పించి గడ్డం గీసేసినాము. జౌళంగిడినించీ పది గజాల కొత్త గుడ్డ కూడా

"అదురుష్టం జేసుకున్నాడు గనకనే బహుదూర్‌సారు ముసల్మానుగా బుట్టి శుక్రారంనాడు ప్రాణం యిడిసిపెట్టినాడు. బార్జాక్ దాంకా ఖబర్‌స్థాన్‌లో నలభై దినాలుంటాడు. ఆపైన హాడిత్ అయినాంక డైరెక్టుగా స్వర్గానికే పోతాడు. ముసల్మాన్ల స్వర్గమంటే సటపటమైందిగాదు. అక్కడ కళ్ళతో చూళ్లేనంత, చెవుల్లో యినలేనంత, గుండెకాయతో తూకమెయ్యలేనంత ఖుషామత్తు దొరుకుతుందని ఖురానులో దెబ్బగొట్టిచెప్పినారు. అక్కడ పెద్ద వంకల నిండా సారాయీ కల్లూ, యెండే పడని చెట్ల నీడల్లో కావాల్సినంత మంది అందమైన ఆడోళ్ళూ దొరకతారు..."

తెప్పించినాను. యింగ ఆయనకు నీళ్ళు పోసేసి గుడ్డ చుట్టేస్తే సరిపోతింది'' అంటూ వివరాలు వెల్లడించిన తర్వాత పాచ్చాసాహేబు తీవిగా చిరునవ్వు నవ్వేశాడు.

"గంధోళి కొంచెం యెక్కువగా రాయిబాయ్. దానికయ్యే ఖర్చు మాత్రం నాదే! కావాలంటే పాచ్చాసాహేబును ఆ దుడ్డుతో యింకొంచెం సెంటు జాస్తీగా తెప్పించమను'' అన్నాడు పినపెద్ద. ఆ తర్వాత రాఘవరెడ్డికేసి తిరిగి "అదురుష్టం జేసుకున్నాడు గనకనే బహుదూర్‌సారు ముసల్మానుగా బుట్టి శుక్రారంనాడు ప్రాణం యిడిసిపెట్టినాడు. బార్జాక్ దాంకా ఖబర్‌స్థాన్‌లో నలభై దినాలుంటాడు. ఆపైన హాడిత్ అయినాంక డైరెక్టుగా స్వర్గానికే పోతాడు. ముసల్మాన్ల స్వర్గమంటే సటపటమైందిగాదు. అక్కడ కళ్ళతో చూళ్లేనంత, చెవుల్లో యినలేనంత, గుండెకాయతో తూకమెయ్యలేనంత ఖుషామత్తు దొరుకుతుందని ఖురానులో దెబ్బగొట్టిచెప్పినారు. అక్కడ పెద్ద వంకల నిండా సారాయీ కల్లూ, యెండే పడని చెట్ల నీడల్లో కావాల్సినంత మంది అందమైన ఆడోళ్ళూ దొరకతారు...''

రాయడం ముగించాక జాబితాను పాచ్చాసాహేబుకిస్తూ "ఖురానులో వొకటి రాసుంటే మీరు రెండుగా చెప్తారెందుకు?'' అంటూ విసుక్కున్నాడు హజరత్తు.

అతడి మాటలు చెవిన బడనట్టుగా "ఆ తోటోణ్ణి ఖబర్‌స్థాన్‌లో గుంతను తవ్వమని చెప్పినాను. నువ్వు రావుకాలం రాకముందే మజీదు కాన్నుంచీ డోలాను అంపించుబాయ్'' అన్నాడు పాచ్చాసాహేబు.

"ముసల్మాన్లకు చెడ్డటైమనేదేమీ వుండదు. రావుకాలమని బేస్తవారం అసర్ నమాజుకు రావా నువ్వు?'' అంటూ అతడికేసి వురిమి చూశాడు హజరత్తు.

అంతవరకూ చెవులు రిక్కించి వింటూ కూర్చున్న రాఘవరెడ్డి పెద్దగా నిట్టూరుస్తూ "పండగలప్పుడు నమాజుకు పొయినంత మాత్రాన, నుదుట్లో నల్లంగా మచ్చ వుండినంత మాత్రాన, సాయిబని యెట్ల తేల్చిపారేస్తారు మీరంతా?'' అంటూ మణేగారు నారాయణరెడ్డికేసి కొరకొరా చూశాడు.

అతడి చూపుల్ని తప్పించుకోవడం కోసం పక్కకు తిరిగిన నారాయణరెడ్డి పక్కింటి వరండాలో వెంకట్రాయలు కనిపించేసరికి వులిక్కిపడ్డాడు. "బహుదూర్‌సారు వాళ్ళ వూరు గురించీ, బంధువులు గురించీ యెప్పుడూ యెందుకు ప్రస్తావన జెయ్యలేదు? దాంట్లో దాచిపెట్టాల్సిన సంగతులేముంటాయి? తొలీనుంచీ ఆయన్ని చూసినప్పుడంతా నాకీ అనుమానం వుండనే వుంది'' చెప్పుకుపోసాగిన మణేగారు వీధిలో జీపు వస్తున్న శబ్దం వినబడగానే మరోసారి వులిక్కిపడ్డాడు. జీపులో నుంచీ కిందికి దిగుతున్న వ్యక్తికేసి విసుగ్గా చూస్తూ "యెప్పుడనంగా టౌనుకు పోయినోడివి! యిప్పుడా వస్తావుండావు మునీంద్రా'' అంటూ ప్రశ్నించాడు.

తనవెంట జీపులో వచ్చిన వ్యక్తి కేసి చూపిస్తూ "యీయన విలియమ్సుని టౌన్లో చర్చిపాస్టరు. బహుదూర్ సారుండే వీధిలోవుండే పోస్టాఫీసులో విచారిస్తే సారు ప్రతినెలా ఆ చర్చికి దుడ్డు మనియార్డరు చేస్తావున్నట్టు తెలిసింది. ఆ చర్చికి ఫోన్ జేసి సంగతి చెప్పేసరికి పాస్టరు సరాసరి చర్చిదగ్గరికే రమ్మన్నాడు. అక్కడ్నించీ నేరుగా యిక్కడికే వస్తావుండాం'' అన్నాడు మునీంద్ర.

తెల్లటి పాంటులోకి తెల్లటి షర్టును టక్ చేసుకున్న ఆ నల్లటి వ్యక్తి ముఖం చిట్లించుకుంటూ "బహుదూర్ నెలనెలా టంచనుగా టీ తే పే జేస్తావున్నాడు. అంత పయస్ క్రిస్టియన్ను యింకెక్కడ చూడబోతం?'' అంటూ వాపోయాడు.

పక్కింటి వరండాలోంచీ "అదీ మాటరు! అంత డెడికేషనూ, ప్యూరిటీ యింకెవరికీ వుండదని నాకు డౌటే. యింక దక్కడని ఆశలొదిలేసిన మా జాన్సన్ను కాపాడింది ఆయనేగదా. ఆయన్ను బర్రీ చేస్తే హానరు నాకు దొరికింది. అంతా ప్రభువు

దయ'' అంటూ స్టేషను మాస్టరు జాన్‌పాల్ వుత్సాహంగా అరవడం వినిపించింది.

''బహదూర్‌సారు ముసల్మానే! కావాలంటే ఆయన నొసట్లో వుండే నమాజు మచ్చను జూడు'' కోపంగా విరుచుక పడ్డాడు పాచ్చాసాహేబు.

''అదేమో నాకు తెలియదు. మా చర్చి రిసిప్టుల పైన ఆయన సిగ్నేచర్లుండాయి. యివి డాకుమెంట్లు. కోర్టుకు పోయినా యివి మాత్రమే చెల్లతాయి'' అన్నాడు పాస్టరు.

మసీదు దగ్గర నుంచీ 'డోలా'ను మోసుకొస్తున్న నలుగురు ముస్లిం కుర్రాళ్ళకేసి పాచ్చాసాహేబు నిరుత్సాహంగా చూడసాగాడు.

* * *

''బహదూర్‌సారెప్పుడూ వొంటికి అతుక్కోని పోయినట్టుండే గుడ్డలే యేసుకుంటా వుండినాడు. యిప్పుడూ లూజు చొక్కాలూ, పేంట్లల్లో పండుకోనుండే మనిషి ఆయనే అని దగ్గిరికి పొయ్యి చూస్తేనే గానీ తెలవదు'' అంటూ వాపోయాడు రాఘవరెడ్డి.

పొద్దు వొంటారుతూ వుండడంతో రైల్వేస్టేషను పక్కనున్న పొడవాటి నేరేడు చెట్లనీడలు క్వార్టర్సన బడే నాలుగు పెంకుటిండ్ల వరకూ వ్యాపిస్తున్నాయి. రైల్వేస్టేషను ముందున్న వొకే వొక రైల్వే ట్రాకు దూరంగా వుత్తరం వైపున కనిపిస్తున్న చిన్న పల్లెటూరునుంచీ గుబులు గుబులుగా సాగి వచ్చి, స్టేషను ముందు నుంచి దక్షిణ దిశకేసి పారిపోయి, కొండమలుపు దగ్గర మాయమౌతోంది.

ప్రొద్దునోసారి, రాత్రి మరోసారి, రోజుకు రెండు సార్లు మాత్రమే రైలు రాకతో మేలుకోవడానికి అలవాటుపడ్డ చిన్న రైల్వేస్టేషను అనుకోకుండా సంభవించిన ఘడావుడికి తట్టుకోలేక పోతున్నట్టుగా కంగారుపడుతోంది.

పెంకుటింటి వరండాలో చెక్కబెంచీపైన పడుకోబెట్టిన శవంపైన వుదయం కనిపించిన చిరనవ్వు వడలిపోయి వుంది. యింటిముందు కట్టిన మదీనా సప్లయర్ల షామియానా గాలి వీచినప్పుడల్లా శబ్దం చేస్తూ వూగుతోంది.

''ముసల్మాననే మనిషికి జిహాద్ తెలిసుండాలి. బీదోళ్ళకు మేలు జెయ్యాలంటే మనవాళ్ళల్లో బీదోళ్లే కనిపించరా? తెలిసి చేసినా, తెలియకుండా దారి తప్పినా కాపిర్ కాపిరే'' అంటూ గొణగసాగిన పిన పెద్ద, తన ముందుకు కాఫీ కప్పుల ట్రే రాగానే వో కప్పందుకున్నాడు. అతడి పక్కన కూర్చున్న రాఘవరెడ్డి కూడా వో గ్లాసు చేతికందుకుని ఆదరాబాదరాగా రెండు గుక్కలు జుర్రుకున్నాడు. యింతలో మణేగారు కిసుక్కుమని నవ్వడం వినిపించి, కంగారుపడుతూ తిరిగి చూశాడు. ''ఆ కాఫీలు తెచ్చిందెవురో గమనించినావా?'' అని అడిగినాడు మణేగారు. రాఘవరెడ్డి తెలియదన్నట్టుగా తల అడ్డంగా తిప్పాడు.

''మీ సేద్యగాడు వెంకటోడి చిన్నబామ్మర్ది సుబ్రమణ్యం వాడు. మనిండ్లల్లో అయితే వాడు మన పెళ్లోకి వచ్చి గిన్నె దూరంగా పట్టుకుంటే మన ఆడోళ్ళు మైల తగలకుండా చేతులుపైకెత్తుకొని సద్ది బోస్తారు. యిక్కడ వాడెంత ధైర్నంగా మనదగ్గిరికి కాఫీలెత్తుకొనొచ్చినాడో జూడు'' అన్నాడు మణేగారు యెకసెక్కంగా.

రాఘవరెడ్డి కంగారుపడుతూ తన చేతిలోని కాఫీ కప్పును కిందపెట్టేయబోయాడు.

''సగం తాగేసినాంక కొత్తగా పోగొట్టుకునేదేమీ లేదులే. పైగా వాడిప్పుడు జాన్ సుబ్రమణ్యం'' అంటూ మరోసారి నవ్వేశాడు మణేగారు.

యెటూ తోచకపోవడంతో రాఘవరెడ్డి తలగోక్కోసాగాడు.

''టాన్స్‌ఫర్ రానీయకుండా యీ స్టేషను మాస్టరు జాన్‌పాల్‌ను మనూర్లోనే పది పన్నెండేళ్ళుగా వున్నిచ్చిందే పొరబాటైపోయింది. చాలని దానికి యింకిద్దరు పోర్టర్లను గూడా వాళ్ళోళ్ళనే రప్పించుకున్నాడు. మెల్లింగా మన సేద్యగాళ్ళపైన వలేసినాడు. గుట్టకింద ఆ పొరంబోకు నేలకు పర్మిషను తెప్పించుకోని చర్చి గట్టించినాడు. యిప్పుడా మాలపల్లెలో సగం మంది అక్కడికే పోతా వుండారు'' అన్నాడు మణేగారు కుర్చీలోకి మరింతగా చేరగిలబడి పెద్దగా ఆవులిస్తూ.

కళ్ళు మినకరిస్తూ రాఘవరెడ్డి జాన్‌పాల్ క్వార్టర్సుకేసి చూశాడు. శవం దగ్గర వెలిగించిన అగరొత్తుల పొగలు ముసురుకోగా పెంకుటిళ్ళు మాయమైపోతున్నట్టుగా కాస్సేపూ, యిప్పుడిప్పుడే ఆకారాన్ని సంతరించుకున్నట్టుగా కాస్సేపూ కనపడుతోంది. వరండాలో శవాన్ని పడుకోబెట్టిన బెంచీ చుట్టూ కొంగులు తలలపైకి లాక్కున్న ఆడవాళ్ళు యెర్రంచు పుస్తకాల్ని వల్లిస్తున్నారు. గోడపైని కాలెండర్లో యేసు క్రీస్తు దయగా చూస్తున్నాడు. యింటిలోపలికీ బయటికీ నల్లటి మనుషులు బలాదూర్లు తిరుగుతున్నారు.

''బహదూర్‌సారుగూడా చూసేదానికి వీళ్ళ మాదిరిగా కన్వర్టెడ్ క్రిస్టియన్‌గానే కనిపిస్తావుండాడు'' అంటూ మరోసారి వొళ్ళు విరుచుకున్నాడు మణేగారు. తర్వాత జాన్‌పాల్‌కేసి తిరిగి ''యిప్పటికే పొద్దువాలిపోయింది. కొంచెం బిన్నాగా తెమిలించు'' అంటూ తొందరచేశాడు.

నడుముపైన్నుంచీ జారిపోతున్న పాంటును పైకి లాక్కుంటూ ''కాఫిన్ను త్వరగా అంపించమని టౌనుకు ఫోను జేసినాను. కాఫినుకు మంచి నగిషీలు జోడించమని చెప్పినాను. పైన నాణ్యమైన అద్దాన్ని బిగించమన్నాను'' అన్నాడు జాన్‌పాల్.

''బతికినోళ్ళయితే అద్దంలో సుద్దులు జూసుకుంటారు. చచ్చిపోయినోళ్ళకు అద్దమెందుకు?'' అన్నాడు మణేగారు వెటకారంగా.

జాన్‌పాల్ కూడా అలాంటి నవ్వునే ప్రతిఫలిస్తూ ''కొన్ని దినాల తర్వాత బహదూర్‌సారు బంధువులెవరైనా వచ్చినారనుకోండి అప్పుడు పిట్‌ను తవ్వించి, కాఫిన్ పైనుండే చిన్న చెక్క తలుపులు తెరిపించి, అద్దం గుండా బాడీ ముఖాన్ని చూపించచ్చు'' అన్నాడు.

''పూడ్చేసిన శవాన్ని మళ్ళా చూపించేదెందుకు? యిదేం అనాచారం?'' అంటూ మణేగారు ముఖం చిట్లించుకున్నాడు.

''డూమ్స్‌డే అప్పుడు ప్రభువు పిలిస్తే చచ్చిపోయిన మనుషులంతా కాఫిన్లలోంచి లేచి నడుచుకో నొచ్చేస్తారు'' అన్నాడు జాన్‌పాల్ గంభీరంగా.

''సిమెట్రీలో పిట్‌ను తవ్వమని యిద్దర్ని పంపించినాను. టౌన్లో వుండే మా పాస్టరుకు ఫోను జేసినాను. ఆయన రాంగానే ఫ్యునరల్ సర్వీసు మొదులుపెట్టేస్తాను''

''మధ్యానం టౌన్నుంచీ వచ్చిన గురువుతోనే పని కానిచ్చేయగూడదా? దానికోసరం యింకో గురువు రావాల్నా?'' అన్నాడు మణేగారు చిరాకు పడుతూ.


''మధ్యానం వచ్చింది పెంటకోస్టు చర్చిపాస్టరు. మాక్కావలసింది బాప్టిస్టాయన. మా చర్చిని యిక్కడ యిప్పుడిప్పుడే డెవలప్ చేస్తావుండాము. మాకు తొందర్లోనే పర్మినెంటు పాస్టర్ను అపాయింట్ చేస్తారు. అంతవరకూ మాకీ వెయిటింగ్ తప్పదు'' అన్నాడు జాన్‌పాల్ ముసిముసినవ్వులు నవ్వుతూ.

మణేగారు విసుగుతో నొసలు చిట్లిస్తూ ''యేం పర్వాలేదు, యీ గురువునే ప్రార్థన మొదులుపెట్ట

## పోషకాహారం సీతాఫలం



- సీతాఫలం పండు తింటే అజీర్తి మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణశక్తి పెరుగుతుంది.
- సీతాఫలాల గుజ్జును జ్యూస్‌లా చేసి పటిక బెల్లం లేదా చక్కెర వేసి పాలతో కలిపి ఇస్తే పాలిచ్చే తల్లులకు, ఎదిగే పిల్లలకు మంచి ఆహారం.
- నరాలు, కండరాల బలహీనత గలవారికి ఈ పండు మంచి పోషకాహారం.
- చర్మవ్యాధులతో బాధపడేవారికి యాంటీసెప్టిక్‌గా పనిచేస్తుంది.
- సీతాఫలం గుజ్జును చర్మంపై ఏర్పడిన గడ్డలకు పూసి కట్టు కడితే అవి తొందరగా పగిలి నయమవుతాయి.
- సీతాఫల ఆకులను మెత్తగా నూరి ఆ పసరు ఒంటికి రాస్తే గజ్జి, తామర లాంటి చర్మవ్యాధులు తగ్గిపోతాయి.




మను. బహుదూర్‌సారు చేరాల్సిన చోటులో తేడా యేమీరాదు'' అన్నాడు.

జాన్‌పాల్ యీసారి మరింతగా సిగ్గుపడి పోతూ ''భలేవాళ్ళండీ మీరు! మేము రిక్వెస్టు చేసినా ఆ పాస్టరు వొప్పుకోడు. ఆ కాడికి ఆయనే మేలు. భక్తసింగు గ్రూపు పాస్టరుగానైతే మా యింటి ఛాయలకైనా వచ్చుండడు'' అనేశాడు.

అతడికేసి వురిమి చూస్తూ ''బహుదూర్‌సార్‌ది మీ గ్రూపేనని నీకెట్లా తెలుసు?'' అంటూ మణే గారు లా పాయింటు రాదీశాడు.

''ఆ సంగతి నాకు తెలియదుగానీ, నేనీ పని జరిపించాలంటే మాత్రం మా పాస్టరు వొప్పుకోవల సిందే. బహుదూర్‌సార్ లాంటి పయస్ క్రిస్టియ నుకు డెత్‌రైట్స్ జరిపిస్తే వాళ్ళ పై ఆఫీసునుంచీ పెద్దమొత్తంలో ఫండ్సు వస్తాయని యీ పెంట కోస్టు చర్చి పాస్టరు పట్టుబట్టినాడు. నేను కూడా కొంచెం డొనేషను వసూలుచేసి పంపిస్తానని చెప్పి ఆయన కాళ్ళా వేళ్ళాబడి వొప్పించినాను...'' అన్నాడు జాన్‌పాల్ యెవరో తరుముతున్నట్టుగా దూరంగా పారిపోతూ.

పెద్దగా శబ్దం చేస్తూ సుత్రగాలొకటి స్టేషను ప్లాట్‌ఫారంపైన గింగిరాలు తిరుగుతోంది. క్వార్టర్సు వెనకాల కుక్కలు రెండు పెద్దగా కీచులా డుకుంటున్నాయి. షామియానా ముందున్న చింత చెట్టుపైన కాకులు పెద్దగా గోలచేస్తున్నాయి.

''ఆ మిద్దెంటోళ్ల మద్దిస్తాన్ని యీపొద్దు రాత్రి కైనా తెంచేద్దామనుకుంటిని. యిక్కడ యెంతకూ దానం జరగటంలేదు'' అని సణుగుతూ మణేగారు బహుదూర్ శవంకేసి విసుగ్గా చూశాడు.

''పెద్ద వుప్పరపల్లిలో మామిడి తోట బేరం ఖరారయింది. యీపొద్దు సాయంత్రానికంతా అడ్వాన్సియ్యాలని మాట. లేటయితే తోటగల్లోడు మాటపైన నిలబడడేమోనని బయంగా వుంది'' అన్నాడు పినపెద్ద పలవరిస్తున్నట్టుగా.

యింతలో మట్టిబాటపైన జీపొకటి దుమ్మును రేగ్గొడుతూ పరతెంచి రావడం గమనించి పైకిలేచి ''అదో, వచ్చేస్తావుండాదిలే'' అంటూ వుత్సాహంగా కేకేశాడు.

జీపు క్వార్టర్సు ముందు ఆగీ ఆగక మునుపే జాన్‌పాల్ ''కాఫిన్..పాస్టర్...'' అని కలవరిస్తూ ముందుకు పరిగెత్తాడు.

జీపులోంచీ కిందికి దిగిన వ్యక్తి ''బహుదూర్ బాడీ యెక్కడ?'' అని అడిగాడు. చేతికి క్వార్టర్సు కేసి చూపుతున్న జాన్‌పాల్ వైపుకు సూటిగా చూస్తూ ''బహుదూర్ తన శరీరాన్ని మా కాలేజీకి డొనేట్ చేసినాడు. మీరు బాడీనిస్తే తీసుకెళ్ళిపో తాము'' అన్నాడు.

''హౌ్జిట్ పాజిబుల్! ఆయన పయస్ క్రిస్టి యన్. ఆయన్ను బర్రీ చేయాల్సిందే'' అంటూ గొల్లుమన్నాడు జాన్‌పాల్.

''ఆ పాస్టర్ కొడుకు యేదో పనిపైన మా మెడి కల్ కాలేజీకొచ్చి, యీ సంగతి చెప్పినాడు కాబట్టి సరిపోయింది. యీ ఫారంలో బహుదూర్ సంతకం కూడా వుంది. కావాలంటే వెరిఫై చేసుకోండి'' అన్నాడతను ముక్తసరిగా.

''అది బహుదూర్‌సార్ చేవ్రాలేనని నమ్మకమే ముంది?'' జీపుచుట్టూ వలయాకారంలో నిలబడి పోయిన గుంపులోంచీ యెవరో ప్రశ్నించారు.

''ఆ కాగితంలో సాక్షుల సంతకాలు కూడా వున్నాయి. నేనక్కడ డీయంవోను, కావాలంటే పోలీ సుల్ని కూడా పిలిపించండి'' అన్నాడతను సవాలు విసురుతున్నట్టుగా. తర్వాత మెల్లగా పక్కకు తిరిగి జీపులోంచీ దిగిన వ్యక్తులను చూస్తూ ''వెళ్ళి బాడీ తీసుకురండి'' అని ఆజ్ఞాపించాడు.

డీయంవో చేతిలోని ఫైలును తీసుకుని రెండు మూడుసార్లు చదివిన తర్వాత ''బహుదూర్‌సార్ పూర్తిపేరు బహుదూర్‌జాన్ అట'' అన్నాడు సాలో చనగా జాన్‌పాల్.

''జాన్ అంటే స్పెల్లింగేందో చూడు. ముస ల్మాన్లు గూడా జాన్ అనిపేరుపెట్టుకుంటారు. స్పెల్లింగొకటే తేడా'' అన్నాడో గడ్డం యువకుడు.

''యిది జే, యే, యెన్నో, జే, యే, ఐ, యెన్నో క్లియర్‌గా తెలియడం లేదు'' అని సమాధానం చెప్పాడు జాన్‌పాల్.

గుంపులోంచీ వో వ్యక్తి ''ఆగండాగండి. జే, యే, ఐ, యెన్ అయితే జైన్.. ఆయన మావోడు. కానీ మావోళ్ళు చచ్చిపోయినప్పుడు చెయ్యాల్సిన సాంగ్యాలు నాకు విలావిరిగా తెలియదు. టౌన్లో వుండే మా సంఘం సెకరట్రీకి ఫోను జేస్తాను'' అని గొంతు చించుకున్నాడు.

''నిన్నగాక మొన్న మావూరికొచ్చి పాన్ బ్రోకరు షాపుతెరిసినోడివి, నీకే అంత ధీమా వుంటే మాకెంతుండాల షేటూ! చర్చికి టీతే కట్టినోడు క్రిస్టి యను గాకుండా వుండడు. మా దగ్గిర రుజువు చేసే రశీదులుండాయి'' అంటూ జాన్‌పాల్ పిడికిలి బిగించాడు.

''శవాన్ని మాకప్పగించకుండా మీరడ్డం పడితే నేను పోలీసుల్ని పిలవవలసి వస్తుంది. కాండిడేటు మాకు రాసిచ్చిన డిక్లరేషను పవరెంతో, కేసులో తగులుకొని, కోర్టులచుట్టూ తిరుగుతున్నప్పుడు మాత్రమే మీకర్థమవుతుంది'' అన్నాడు డీయెంవో కాలరెగరేస్తూ.

వరండాలో శవాన్ని స్ట్రెచర్‌పైకి దొర్లించాక మెడికల్ కాలేజీ వుద్యోగి ''బాడీ నొంటరిగా వదిలి పెట్టి అందురూ జీపును చుట్టుముట్టేసినారు జూడు. యే కుక్కో నక్కో దీన్ని లాక్కొని పోయినా పట్టించు కునే గతి లేదు'' అని వెబుతూ నవ్వేశాడు.

శవాన్ని జీబులోకి తరలించేశాక వాళ్ళిద్దరూ బుద్ధిమంతుల్లా వెనకసీట్లో కూర్చునేశారు.

గుంపునంతా వోసారి ధీమాగా కలియజూసిన తర్వాత డీయంవో జీపులో కూర్చున్నాడు. జన మంతా బిక్కమొహమేసుకుని చూడసాగారు. పెద్దగా శబ్దం చేస్తూ జీపు బయల్దేరింది.

బోసిపోయిన తన యింటి వరండాకేసి దిగు లుగా చూస్తూ ''దూమ్ముడే వరకూ సార్‌ను కాఫి న్‌లో పెట్టి కాపాడలేకపోయినాం. ఆ మెడికల్ స్టూడెంట్ల చేతుల్లో పడి ఆయన బాడీ యెన్ని ముక్క చెక్కలైపోతుందో'' అన్నాడు జాన్‌పాల్ గద్గద కంఠంతో.

''ఆయన జాన్‌గాదూ, జాన్నూ గాదూ, జైన్ అంటా వుండారుగదా'' అంటూ వెంకట్రాయలు పాన్ బ్రోకరుకేసి చూస్తూ కన్నుగీటాడు.

''వీళ్ళంత వుపాతకులో చూడు. శవాన్ని యమ భటుల మాదిరిగా మోసుకోని పోతావుండారు'' అన్నాడు మణేగారు పెద్దగా నిట్టూరుస్తూ.

''అయ్యయ్యో! అంత మాటనద్దన్నా. బహు దూర్‌సార్ పుణ్యాత్ముడు. ఆయన్నెత్తుకోని పొయ్యే వాళ్ళు యమభటులయుండరు. వాళ్ళు స్వర్గానికి మోసుకొని పోయే దేవతలే అయ్యుండాల'' అన్నాడు రాఘవరెడ్డి నిస్సారంగా.

''ఆమాట మాత్రం సత్యం. బహుదూర్ పొయి చేరే చోటు యేద్దైనా అది మాత్రం స్వర్గమే. తప్పదు'' అన్నాడు పాచ్చాసాహేబు బొంగురుపో తున్న గొంతుకతో...

★